పెద్దపల్లి: స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే అరుణ శ్రీకి పుష్పగుచ్ఛం ఇస్తున్న టీఎన్జీవో సంఘం జిల్లా అధ్యక్షుడు బొంకూరి శంకర్

అదనపు కలెక్టర్‌కు బర్త్‌డే విషెస్

పెద్దపల్లి, డిసెంబర్23: పెద్దపల్లి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే అరుణ శ్రీకి టీఎన్జీవోలు, అధికారులు, సిబ్బంది బర్త్‌డే విషెస్ తెలిపారు. శనివారం కలెక్టరేట్‌లో ఆమెను యూనియన్ నాయకులు కలిసి పుష్పగుచ్ఛమిచ్చి శాలువాతో సన్మానించారు. టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షుడు బొంకూరి శంకర్, సహ అధ్యక్షుడు ఎన్ సుధీర్, పట్టణాధ్యక్షుడు అయిరెడ్డి సందీప్‌రెడ్డి, అనిత పాల్గొన్నారు.

ఘనంగా గీతా జయంతి వేడుకలు

ఓదెల, డిసెంబర్ 23: ఓదెలలోని శ్రీకృష్ణాలయంలో శనివారం ఆలయ నిర్మాణ దాత బైరెడ్డి రాజిరెడ్డి ఆధ్వర్యంలో గీతా జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. భక్తులు తరలివచ్చి గీతాపారాయణం చేశారు. వేదపండితులు యజ్ఞం, నవగ్రహ పూజ, కృష్ణభగవాన్‌కి అభిషేకం, పూర్ణాహుతి, మంత్రపుష్పం, తీర్థ ప్రసాద వితరణ, 701 శ్లోకాల పఠనం తదితర పూజాకార్యక్రమాలు చేశారు. మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్, సభ్యులు ఆకారపు సదానందచారి, గోలి చంద్రమౌళి పాల్గొన్నారు.

అల్ఫోర్స్‌లో

క్రిస్మస్, ముక్కోటి ఏకాదశి, రైతుదినోత్సవ వేడుకలు

సుల్తానాబాద్ : అల్ఫోర్స్ పాఠశాలలో ముందస్తు క్రిస్మస్ వేడుకలలో విద్యార్థుల ప్రదర్శన

సుల్తానాబాద్, డిసెంబర్ 23 : ప్రపంచ వ్యాప్తంగా క్రిష్టియన్ల ఆరాధ్య దైవమైన ఏసుక్రిస్తు జన్మదినాన్ని స్మరించుకునే వార్షిక పండుగ క్రిస్మస్ పండుగ అని అల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత వి.నరేందర్‌రెడ్డి అన్నారు. డిసెంబర్ 25న జరుపుకునే ఈ పండుగ విశిష్టతను తెలుపుతూ శనివారం సుల్తానాబాద్‌లోని అల్ఫోర్స్ పాఠశాలలో అంగరంగా వైభవంగా విద్యార్థులచే నిర్వహించారు. ఈ సందర్భంగా నరేందర్‌రెడ్డి మాట్లాడుతూ కులమతాలకు అతీతంగా పాఠశాలలో అన్నీ మతాలకు సంబందించిన వేడుకలను విద్యార్థులచే నిర్వహించడం జరుగుతుందన్నారు. అన్నీ మతాలకు సంబందించిన విషయ పరిజ్ఞానం విద్యార్థులకు తెలియజెప్పేందుకు ఈ వేడుకలను నిర్వహిస్తున్నామన్నారు. అలాగే దేశానికి వెన్నుముక అయినటువంటి రైతులకు సంబందించిన రైతు దినోత్సవ వేడుకలను నిర్వహించామని తెలిపారు. అంతేకాకుండా ముక్కోటి ఏకాదశి సందర్భంగా ఏకాదశి విశిష్టతను తెలుపుతూ విద్యార్థులు ప్రదర్శించిన స్కిట్ పలువురిని ఆకర్శించింది. ఒకేరోజు క్రిస్మస్, ముక్కోటి ఏకాదశి, రైతు దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వ హించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్‌తో పాటు అధ్యాపక బృందం, పాల్గొన్నారు.

ట్రినిటీలో ముందస్తు క్రిస్మస్ వేడుకలు

పెద్దపల్లి కమాన్: చిన్నారులతో మున్సిపల్ చైర్‌పర్సన్ డాక్టర్ మమతారెడి

పెద్దపల్లి కమాన్, డిసెంబర్ 23 : పెద్దపల్లి ట్రినిటీ మోడల్ ప్రైమరీ స్కూల్‌లో శని వారం ముందస్తు క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ డాక్టర్ మమతారెడ్డి హాజరై చిన్నారులతో సరదాగా గడిపారు. క్రిస్మస్ శుభాకాంక్షలు చెప్పారు. చిన్నారులు వివిధ వేషధారణల్లో ఆకట్టుకున్నారు.

రైతు దినోత్సవంలో ఎమ్మెల్యే

సుల్తానాబాద్‌రూరల్, డిసెంబర్23:మండలంలోని సుద్దాలలో శనివారం నిర్వ హించిన రైతుదినోత్సవానికి ఎమ్మెల్యే విజయరమణారావు హాజరయ్యారు. ట్రాక్టర్‌తో వరి మడి చదును చేశారు. మహిళలు, విద్యార్థులతో కలిసి వరి నాటు వేశారు. జడ్పీ టీసీ మినుపాల స్వరూపరాణీప్రకాశ్‌రావు, విద్యార్థులు, నాయకులు ఉన్నారు.

PUBLIC NOTICE

I, issue the Public Notice on behalf of SHRIRAM FINANCE LTD Godavarikhani Branch as under:

Smt Mohammad Shabana W/o Mohd. Kaleem Pasha R/o Swatantra chowk, Laxminagar Road of Godavarikhani of Ramagundam Mandal of Peddapalli District needs loan by mortgaging the below mentioned property and the Finance Company also accepted for the same after verifying all the relevant documents with regard to the above said property.

SCHEDULE OF THE PROPERTY

Open place of dismantled house bearing H.No. 19-7-115 constructed in the open land in to an extent of 42.97 Square yards, situated at Swatantra Chowk, Laxminagar Road of Godavarikhani of Ramagundam Mandal of Peddapalli District bounded as under:

East : House of Nazeerunnisa begum bearing H.No. 19-7-115/1
West : House of Md. Riyaz bearing H.No. 19-7-116
North : House of Sardar Baig bearing H.No. 19-7-123
South : Road

It is hereby informed that if any one has any objection with respect to the above property, please contact within 3 days from the date of notice with proper evidence, in default, SHRIRAM FINANCE LTD, Godavarikhani Branch will release the loan amount treating that there is no objection from anybody and no objection will be entertained thereafter.

Sd/- **Pettem Srinivas,** Advocate
Godavarikhani. Mobile No. 98494 28033

ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా, నా క్లయింట్ మోర సుధాకర్ S/o. రాజమల్లు గారు, శాంతినగర్ Interior Side రోడ్ లొకాలిటీ, పెద్దపల్లి V/o. పెద్దపల్లి (M) లో గల సర్వే నెంబరు: 338/2 కి సంబంధించిన 350-00 Sq.Yrds ఖాళీ నివేశన స్థలం ని శ్రీ గూళ్ళ అశోక్ కుమార్ గారి వద్ద నుండి Regd. Sale Deed No. 10974/2021 Dt: 11-10-2021 ద్వారా కొనుగోలు చేసి ఉంటిరి. గూళ్ళ అశోక్ కుమార్ గారు అట్టి ఆస్తిని నాగినేని దేవేందర్ రావు గారి వద్ద నుండి Regd. Sale Deed No. 3081/2008 Dt: 23-07-2008 ద్వారా పొంది ఉంటిరి, మరియు అట్టి ఆస్తిని నాగినేని దేవేందర్ రావు గారు, శ్రీ ఓం ప్రకాష్ Attal మరియు 3 ఇతరుల గారి వద్ద నుండి Regd. Sale Deed No. 99/1983, Dt: 19-01-1983 ద్వారా పొంది ఉంటిరి. నా క్లయింట్ మోర సుధాకర్ S/o. రాజమల్లు కి Registration సమయమున అన్ని Original లింక్ డాకుమెంట్స్‌ను స్వాధీనపరిచి ఉంటిరి. కానీ లింక్ డాక్యుమెంట్ Original Regd. Sale Deed No. 99/1983 Dt: 19-01-1983 పెద్దపల్లి నుండి ధర్మారం కి బైక్ పై పోవుచుండగా ఎక్కడో పడిపోయి ఉన్నది. దీనికి సంబంధించి నా క్లయింట్ పోలీస్ స్టేషన్ ధర్మారం లో కంప్లైంట్ చేసి ఉంటిరి. కావున Original Link Document No. 99/1983 Dt: 19-01-1983 ఎవరికైనా దొరికినచో దిగువ తెలుపబడిన అడ్రస్ కి 7 రోజులలో అందచేయగలరు, మరియు ఇట్టి ఆస్తి పై ఎవరికైనా ఎలాంటి అభ్యంతరములు కానీ ఆక్షేపణలు కానీ ఉన్నచో ఈ ప్రకటన తేదీ నుండి 7 రోజులలో దిగువ చూపబడిన అడ్రస్ కి తెలియజేయగలరు మరియు తరువాత వచ్చు అభ్యంతరములు చెల్లనేరవు.

Sd/- **S.V. RAMA DEVI,** ADVOCATE
Flat No. 503, Aditya Towers, Shankargunj, Peddapalli.
Cell: 99631 51859.

లోక్‌అదాలత్‌ను వినియోగించుకోవాలి

సుల్తానాబాద్, డిసెంబర్ 23: ఈ నెల 30న సుల్తానాబాద్ మున్సిఫ్ కోర్టు ఆవరణలో నిర్వ హించనున్న జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని సివిల్ జడ్జి జీఎస్ఎల్ ప్రియాంక కక్షిదారులకు సూచించారు. శనివారం కోర్టు ఆవరణలో ఫ్రీ లోక్‌అదాలత్ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ హైకోర్టు ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న లోక్‌అదాలత్‌లో సివిల్, క్రిమినల్ కేసులతో పాటు ఫ్రీ లిటిగేషన్ విషయాల్లోనూ రాజీ కుదుర్చుకోవచ్చునని తెలిపారు. కార్యక్రమంలో సీఐ జగదీశ్, ఎస్ఐ విజేందర్, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు భూసారపు బాలకిషన్‌ప్రసాద్, లక్ష్మీకాంతా రెడ్డి, శ్రీనివాస్‌రావు, జోగుల రమేశ్, లక్ష్మీరాజం, ఆంజనేయులు, భూమయ్య, రవీందర్, నర్సయ్య ఉన్నారు.

క్షేత్రసందర్శనలో విద్యార్థులు

కాల్వశ్రీరాంపూర్, డిసెంబర్23: నో బ్యాగ్ డే సందర్భంగా కాల్వశ్రీ రాంపూర్ హైస్కూల్ విద్యార్థులు శని వారం పోలీస్‌స్టేషన్‌ను సందర్శిం చారు. ఈ సందర్భంగా పోలీస్‌స్టేషన్ లో జరిగే కార్యక్రమ వివరాలు ఫిర్యాదులు తీసుకోవడం, ఎఫ్ఐఆర్ నమో దు, లాకప్‌గదుల గురించి కానిస్టే బుల్ రజిని వివరించారు. కార్యక్రమంలో హెచ్ఎం సునిత, స్టేషన్ హౌజ్ ఆఫీసర్ శ్రీనివాస్, ఉపాధ్యా య సిబ్బంది సత్యప్రకాశ్‌రావు, వెంక టస్వామి, పురుషోత్తం, శ్రీనివాస్ , విద్యార్థినీ విద్యార్థులు ఉన్నారు.

అట్టహాసంగా ఆవిర్భావ సంబురం

ఆర్టీ-2లో స్టాల్స్ ప్రారంభిస్తున్న జీఎం ఎల్‌వీ సూర్యనారాయణ

గోదావరిఖని ఆర్జీ-1 లో బెలూన్లు ఎగురవేస్తున్న జీఎం, అధికారులు

- సింగరేణి ఆర్జీ-2లో ఘనంగా వేడుకలు
- కేక్ కట్‌చేసి ప్రారంభించిన జీఎం సూర్యనారాయణ
- కార్మికుల సంక్షేమానికి కృషి చేస్తామని హామీ

యైటింక్లయిన్‌కాలనీ డిసెంబర్ 23: ఆర్జీ-2లో సింగరేణి ఆవిర్భావ వేడుకలు శనివారం అబ్దుల్ కలామ్ స్పోర్ట్స్ గ్రౌండ్‌లో అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. మైదానాన్ని విద్యుద్దీపాలతో అలకరించారు. ఆకుపచ్చని తోరణాలతో తీర్చిదిద్దారు. ముందుగా ఆర్జీ-2 జీఎం ఆఫీసులో జీఎం ఎల్‌వీ సూర్యనారాయణ, అధికారులతో కలిసి కేక్ కట్ చేసి వేడుకలను ప్రారంభించారు. గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన ప్రధాన వేడుకల్లో జీఎం పాల్గొని సింగరేణి పతాకాన్ని ఆవిష్కరించి బెలూన్లను గాలిలోకి వదిలారు. సింగరేణి రెస్క్యూ, యంత్రాల నమూనాలు, ఫుడ్ స్టాల్స్, వివిధ రకాల స్టాల్స్‌ను ఆయన ప్రారంభించి మాట్లాడారు. సంస్థ సీఅండ్ఎండీ శ్రీధర్ ఆదేశాల మేరకు సంస్థ అభివృద్ధి కోసం ప్రతి ఉద్యోగి పని చేయాలని సూచించారు. కార్మికులు, ఉద్యోగులకు ఇంటి నిర్మాణానికి రూ. 10లక్షల వడ్డీలేని రుణం ఇవ్వనున్నామని ప్రకటించారు. విరమణ కార్మికులకు ఉచితంగా కార్పొరేట్ వైద్యం అందిస్తామని హామీ ఇచ్చారు. సంస్థ ఆర్జీంచిన లాభాల్లో వాటా ఇస్తున్న ఏకైక సంస్థ సింగరేణియేనని కొనియాడారు. ప్రతి ఉద్యోగి బాధ్యతతో పని చేస్తూ సంస్థ నిర్దేశిత లక్ష్యాలను సాధించే దిశగా భాగస్వాములు కావాలని సూచించారు. ఇక్కడ ఎస్ఓటూజీఎం అబ్దుల్ సలీం, ఓసీపీ-3 ఏజెంట్ మధూసుదన్‌రావు, వీకేపీ ఏజెంట్ కాంరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, డీజీఎం (ప) జీ. రాజేంద్రప్రసాద్, సివిల్ డీజీఎం ధనుంజయ్, డీజీఎం (ఎ) ఎర్రన్న, ఐఈడీ డీజీఎం మురళీకృష్ణ,రెస్క్యూ సూపరిండెంట్ మాధవరావు, సీనియర్‌పీఓలు వేణుగోపాల్, వంశీధర్, సురేందర్‌పాల్గొన్నారు.

ఆర్జీ-1లో ఘనంగా సింగరేణి డే

గోదావరిఖని, డిసెంబర్ 23: రామగుండం ఆర్జీ-1లో సింగరేణి ఆవిర్భావ దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. జేఎల్ఎన్ స్టేడియంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆర్జీ-1 జీఎం చింతల శ్రీనివాస్ పతాకావిష్కరణ చేశారు. గాల్లోకి బెలూన్లను ఎగురవేశారు. స్టాళ్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్మికులు, ఉద్యోగులు సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించారు. జీడీకే 2,2ఏ గని విశ్రాంతి మైనింగ్ సర్దార్ మేజిక్ హరి మ్యాజిక్ అలరింపజేసింది. కళ్లకు గంతలతో మోటార్ బైక్ డ్రైవ్ చేశాడు. ఈ సందర్భంగా జీఎం మాట్లాడారు. ఈ ఆర్థిక సంవత్సరంలో నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి లక్ష్యానికి అనుగుణంగా రామగుండం డివిజన్ 1ను ముందు సాగుతోందని చెప్పారు. ఇప్పటి వరకు 31.2 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తికి గాను 29.19 లక్షల టన్నులు సాధించినట్లు తెలిపారు. ఓపెన్‌కాస్ట్ ప్రాజెక్టు 5తో పాటు జీడీకె 11గనిలో కంటిన్యూస్ మైనర్ ద్వారా బొగ్గు ఉత్పత్తి సాధించామన్నారు. 1 కోటి 70లక్షలతో నిర్మిస్తున్న ఎస్‌టిపి మార్చినాటికల్లా ప్రారంభోత్సవానికి సిద్ధమవుతుందన్నారు. సామాజిక బాధ్యత స్వయం ఉపాధి కల్పనలో భాగంగా ఇప్పటి వరకు ఆర్జీ-1 ఏరియాలో రూ. 87లక్షలు చేశామని, 19 సెంటర్లలో వివిధ వృత్తి శిక్షణ తరగతులు నిర్వహించి 570 మందికి శిక్షణ ఇచ్చామన్నారు.

జాతీయస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపిక

విద్యార్థిని అభినందిస్తున్న ప్రిన్సిపాల్ దీన

ధర్మారం,డిసెంబర్ 23: ధర్మారం ఆదర్శ స్కూల్‌లో ఇంటర్ సెకండీయర్ సీఈసీ విద్యార్థిని మారం శ్రావ్య జాతీయస్థాయి ఎస్జీఎఫ్ అండర్ -19 జాతీయ అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికైంది. శ్రావ్య ఈనెల 7 నుంచి 9 వరకు హనుమకొండలో జరిగిన రాష్ట్రస్థాయి హై జంప్ పోటీల్లో సత్తాచాటి ద్వితీయ స్థానం సాధించింది. ఈనెల 26 నుంచి 30 వరకు మహారాష్ట్రలోని చంద్రపూర్‌లో జరిగే జాతీయస్థాయి పోటీల్లో పాల్గొంటుందని ప్రిన్సిపాల్ మన్నె దీన తెలిపారు. శనివారం విద్యార్థినిని ప్రిన్సిపాల్ , టీచర్లు, పీఈటీలు బైకని కొమురయ్య, మేకల సంజీవరావు అభినందించారు.

నాగేపల్లి, స్వర్ణపల్లి గ్రామాలకు బస్సు సౌకర్యం

మంథని రూరల్, డిసెంబర్ 23: నాగేపల్లి, స్వర్ణపల్లి గ్రామాలకు ఆర్టీసీ బస్సు సౌకర్యం అందుబాటులోకి వచ్చింది. శనివారం నాగేపల్లిలో ఆర్టీసీ బస్సు ఎదుట గ్రామస్తులు కొబ్బరికాయలు కొట్టి ప్రారంభించారు. కార్యక్రమంలో కొండ మహేందర్, ఎల్లవేన రమేశ్, బెజ్జంకి చిన్న మల్లన్న, మాచిడి రమేశ్, చెవుల రవి, రమేశ్, దబ్బెట శ్రీశైలం, బండారి అశోక్, ఉన్నారు.

రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ట్రినిటీ విద్యార్థులు..

పెద్దపల్లి కమాన్, డిసెంబర్ 23: పెద్దపల్లి ట్రినిటీ ఇంజినీరింగ్ కాలేజీలో డిప్లొమా చదువుతున్న విద్యార్థులు (బాలికలు, బాలురు), శుక్ర, శనివారాల్లో జరిగిన ఉమ్మడి జిల్లా స్థాయి కబడ్డీ పోటీల్లో సత్తాచాటి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. వీరిని శనివారం ట్రినిటీ వ్యవస్థాపకుడు, మాజీ ఎమ్మెల్యే దాసి మనోహర్‌రెడ్డి, చైర్మన్ దాసరి ప్రశాంత్‌రెడ్డి అభినందించారు. కళాశాల అకాడమిక్ డైరెక్టర్ డాక్టర్ అశోక్‌కుమార్, ప్రిన్సిపాల్ డాక్టర్ మణి గణేశ్ ఉన్నారు.

ఘనంగా అంతర్జాతీయ రైతు దినోత్సవం

మంథని రూరల్, డిసెంబర్ 23: అడవి సోమనపల్లిలో వెలుగు రేఖ స్వచ్ఛంద సంస్థ అధ్వర్యంలో శని వారం అంతర్జాతీయ రైతు దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులకు మ్యూజికల్ చైర్స్, టగ్ ఆఫ్ వార్ లాంటి క్రీడలను నిర్వహిం చారు. విజేతలకు బహుమతులు అందజేశారు. అంతకు ముందుకు సర్పంచ్ కోటారి శారదా బాపు, వెలు గురేఖ సీఈవో రజిని కేక్ కట్ చేసి పంచిపెట్టారు.

నిరుపేదలకు చద్దర్ల పంపిణీ

రామగిరి, డిసెంబర్ 23: మండ లంలోని కల్వ చర్లలో సర్పంచ్ గంట పద్మ సహకారంతో ప్రతిభ హోమ్స్ అండ్ కన్‌స్ట్రక్షన్ ఆధ్వర్యంలో శని వారం పాల ప్రవణ్ నేతృత్వంలో పేదలకు మాజీ జడ్పీటీసీ గంట వెంక టరమణా రెడ్డి చేతుల మీదుగా చద్దర్ల ను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ వేముల కనకయ్య, కార్యదర్శి శ్రీనివాస్ ఉన్నారు.

ఏసుక్రీస్తు మార్గం అనుసరణీయం

ఏంబీ గార్డెన్‌లో క్రైస్తవులకు క్రిస్మస్ కానుకలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే విజయ రమణా రావు

- పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణారావు
- ఎంబీ గార్డెన్స్‌లో క్రైస్తవులకు కానుకల పంపిణీ

పెద్దపల్లి టౌన్, డిసెంబర్ 23: ఏసుక్రీస్తు శాంతిమార్గం అనురణీయమని పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణారావు అన్నారు. శనివారం పట్టణంలోని ఎంబీ గార్డెన్స్‌లో క్రైస్తవులకు కానుకలు పంపిణీ చేశారు. అంతకుముందు కేక్ కట్ చేసి ఆర్డీవో మధుమోహన్‌కు తినిపించారు. అనంతరం ఆయన మాట్లాడారు. నిరుపేద క్రైస్తవులు క్రిస్మస్‌ను ఆనందంగా జరుపుకొనేందుకే రేవంత్‌రెడ్డి సర్కారు కానుకలు పంపిణీ చేస్తున్నదని చెప్పారు. ఏసుక్రీస్తు చూపిన బాటలో నేటి యువత నడవాలని కోరారు. ఇక్కడ జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారులు మేరాజ్ మహ్మద్, జడ్పీటీసీలు వంగల తిరుపతిరెడ్డి, బండారు రాంమ్మూర్తి, నాయకులు మినుపాల ప్రకాశ్‌రావు, తుల మనోహర్‌రావు, భూషణ వేణ రమేశ్‌గౌడ్, ఎరుకల రమేశ్, తూముల శ్రీనివాస్, తహసీల్దార్లు రవీందర్‌రెడ్డి, బసీర్, స్వర్ణ, యాకయ్య, ఆర్ఐ నవీన్‌రావు, కౌన్సిలర్లు సుభాష్‌రావు, నూగిల్ల మలకలయ్య, భూతగడ్డ సంపత్, సుద్దమల్ల అమ్రేశ్, పట్టణంలోని ఫాస్టర్లు పేతురు, దానియన్, సంమ్‌సన్‌రెడ్డి, ప్రేమ్‌కుమార్, దేవిడ్, నతానియల్ పాల్గొన్నారు.

సుల్తానాబాద్‌రూరల్: నీరుకుళ్లలోస్వామివారి దర్శనం కోసం క్యూలో భక్తులు

కమాన్‌పూర్: ఉత్తరద్వారం ద్వార స్వామి వారిని దర్శించుకుంటున్న భక్తులు

ముక్కోటి వైభవం

ఉత్తర ద్వారం గుండా స్వామివార్ల దర్శనం

పెద్దపల్లి కమాన్: శ్రీవేంకటేశ్వర ఆలయ ధ్వజస్తంభం వద్ద పూజలు చేస్తున్న భక్తులు

పెద్దపల్లి కమాన్/ ధర్మారం/ సుల్తానాబాద్ మంథని/కమాన్‌పూర్/ పాలకుర్తి/ కాల్వశ్రీరాంపూర్/ యైటింక్లయిన్‌కాలనీ /ఫర్టిలైజర్‌సిటీ డిసెంబర్ 23: పెద్దపల్లి జిల్లాలో శనివారం ముక్కోటి ఏకాదశి వేడుకలను వైభవంగా జరుపుకున్నారు. పెద్దపల్లి వేంకటేశ్వరస్వామి ఆలయం, ధర్మారంలోని శ్రీరామాలయం, గోపాల్‌రావుపేట శ్రీలక్ష్మీ వేంకటేశ్వరస్వామి, ఖిలావనపర్తి రామాలయం, సుల్తానాబాద్‌లోని వేణుగోపాలస్వా మి, శ్రీ లక్ష్మీనారాయణస్వామి, శ్రీ గోపిజనవల్లభ, కాల్వశ్రీరాంపూర్‌లోని హరిహర దేవాలయం, కమాన్‌పూర్‌లోని ఆదివరహస్వామి, పాలకుర్తి మండలం వేంనూర్ వేంకటేశ్వరస్వామి, గోదావరిఖనిలోని వేంకటేశ్వరస్వామి ఆలయాలు కిటకిటలాడాయి. భక్తులు ఉత్తర ద్వారం గుండా స్వామివార్లను దర్శించుకున్నారు. అనంతరం అభిషేక పూజలు చేశారు.

క్రైస్తవుల సంక్షేమానికి కృషి

రామగుండం ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్ మక్కాన్‌సింగ్

క్రిస్మస్ కానుకను అందజేస్తున్న ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్

ఫర్టిలైజర్‌సిటీ, డిసెంబర్ 23: క్రైస్తవుల సంక్షేమానికి రేవంత్‌రెడ్డి సర్కా రు ప్రాధాన్యమిస్తున్నదని రామగుండం ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్ మక్కాన్‌సింగ్ అన్నారు. శనివారం స్థానిక బృందావన్ గార్డెన్స్‌లో వెయ్యిమంది నిరుపేద క్రిస్టియన్లకు కానుకలు పంపిణీ చేశారు. అంతకుముం దు కేక్ కట్ చేశారు. అలాగే సెక్రెడ్ హర్ట్ హైస్కూళ్లో జరిగిన వేడుకల్లో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఇక్కడ గోదావరిఖని వన్‌టౌన్ సీఐ ప్రమోద్‌రావు, కార్పొరేటర్లు మహకాంళి స్వామి, పెద్దెల్లి తేజస్విని ప్రకాశ్, ముస్తాఫా, స్కూల్ కరస్పాడెంట్ లల్లీ జాకబ్, ప్రిన్సిపాల్ జ్యోత్స్న, ప్రైమరీ స్కూల్ ఇన్‌చార్జి ఇన్నమ్మ ఉన్నారు.

క్షేత్రపర్యటనలో విశ్వభారతి విద్యార్థులు

జ్యోతినగర్, డిసెంబర్ 23: అంతర్జాతీయ రైతు దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం ఎన్టీపీసీలోని విశ్వభారతి స్కూల్ విద్యార్థులు క్షేత్రపర్యటన చేశారు. సమీప గ్రామాల్లోని వ్యవసాయ భూములను సందర్శించారు. పంటల సాగును పరిశీలించారు. కార్యక్రమం కో ఆర్డినేటర్ సరస్వతి, పీఈటీ లింగారెడ్డి ఉన్నారు.

పీవీ వర్ధంతి

ముత్తారం, డిసెంబర్ 23: మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శని వారం మాజీ ప్రధాని పీవీ నరసింహరావు వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఇక్కడ ముత్తారం సర్పంచ్ తూటి రజిత రఫీ, కిసాన్ సెల్ మండలాధ్యక్షుడు గాదం శ్రీనివాస్ ఉన్నారు.

కార్మికులు, ఉద్యోగుల కృషి ప్రశంసనీయం

రామగిరి, డిసెంబర్ 23: సింగరేణి 100 మిలియన్ టన్నుల లక్ష్యానికి చేరువలో ఉన్నదని, ఇది కార్మికులు, ఉద్యోగుల సమష్టి కృషి ఫలితమని ఆర్జీ-3, ఏపీఏ జీఎంలు ఎన్ సుధాకర్ రావు, కే వెంకటేశ్వర్లు అన్నారు. సింగరేణి డే సందర్భంగా సంస్థ పతాకాన్ని జీఎం వెంకటేశ్వర్లు ఆవిష్కరించారు. అనంతరం రాణీ రుద్రమదేవి స్టేడియంలో నిర్వహించిన వేడుకల్లో ఆర్జీ-3 జీఎం సుధాకర్ రావు పాల్గొని సింగరేణి పతాకావిష్కరణ చేశారు. అనంతరం వివిధ గనులు, విభాగాల వారిచే ఏర్పాటు చేసిన స్టాల్స్ ప్రారంభించి తిలకించారు. సాయంత్రం వేడుకలను జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. కేక్ కట్ చేసి సింగరేణి శుభాకాంక్షలు తెలిపారు. ఉత్తమ ఉద్యోగులను సన్మానించి సేవా సమితి ద్వారా నిర్వహించిన వివిధ పోటీల్లో ప్రతిభ చూపిన మహిళలకు బహుమతులను అందజేశారు. అనంతరం పలు సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. గనులు, ఓసీపీలలోని వివిధ భారీ యంత్రాల నమూనాలు, బొగ్గు ఉత్పత్తి వెలికితీసే విధానాలను నమూనాల ద్వారా కార్మికులు ప్రదర్శించారు. కార్యక్రమాల్లో సేవా అధ్యక్షురాలు అలివేణి సుధాకర్ రావు, ఏపీఏ జీఎం సతీమణి కే.విజయలక్ష్మీవెంకటేశ్వర్లు, ఇంజనీర్లు ఎలీషా, సీతారామం, ఎస్ఓటూ జీఎంలు రఘుపతి, పైనాన్స్ ఏజీఎం శ్రీనివాసులు, అధికారులు రాధాకృష్ణ, నాగేశ్వరరావు, రాజేందర్, రవీందర్‌రెడ్డి పాల్గొన్నారు.

బొగ్గు బ్లాకుల ప్రైవేటీకరణకు కేంద్రం కుట్ర

యైటింక్లయిన్‌కాలనీ డిసెంబర్ 23: సింగరేణిలోని బొగ్గు బ్లాకులను కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టేందుకు కేంద్రం కుట్రలు చేస్తున్నదని సీఐటీయూ సెంట్రల్ కమిటీ నాయకుడు మంద నర్సింహరావు ఆరోపించారు. శనివారం ఆర్జీ-3 పరిధిలోని ఓసీపీ-1 సీహెచ్‌పీలో నిర్వహించిన గేట్ మీటింగ్‌లో మాట్లాడారు. సింగరేణిని రక్షించుకోవాలంటే ఈనెల 27న జరిగే గుర్తింపు సంఘం ఎన్నికల్లో సీఐటీయూని గెలిపించాలని కార్మికులకు పిలుపునిచ్చారు. గెలిచిన వెంటనే కార్మికులకు 250 గజాల స్థలాన్ని ఇప్పించి సొంతింటి కలను నేరవేరుస్తామని, పెర్క్స్‌పై ఇన్ కం టాక్స్ రీయంబర్స్‌మెంట్ ఇప్పిస్తామని, కొత్త గనులు ప్రారంభించి సంస్థ ను కాపాడుకుంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో గుత్తికొండ గోపాల్, విజయ్‌కుమార్‌రెడ్డి, టీ. నర్సింహరావు, దేవేంద్రచారీ, ఆర్. రాజమౌళి, గంప శ్రీనివాస్, కిషన్, శశిధర్, ఈదునూరి శ్రీనివాస్, మామిడి మల్లయ్య, అంజయ్య పాల్గొన్నారు.

కరోనా నిబంధనలు పాటించాలి

పెద్దపల్లి, డిసెంబర్23: ప్రజలు కరోనా నిబంధనలు పాటించాలని డీఎంహెచ్‌వో డాక్టర్ కే ప్రమోద్ కుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.సర్కారు ఆదేశాల మేరకు దవాఖానల్లో అన్ని ఏర్పాట్లు చేశామని, మందులను అందుబాటు లో ఉంచామన్నారు. జ్వరం, దగ్గు, శ్వాస తీసుకోవడంలో ఇబ్బందిగా ఉన్నవారు కొవిడ్ నిర్ధారణ పరీక్షలు చేయించుకోవాలన్నారు. భౌతిక దూరం పాటించాలని, మాస్క్‌లు ధరించాలని సూచించారు.

స్కూల్ విద్యార్థుల ఆటోబోల్తా..
ముగ్గురికి గాయాలు

జ్యోతినగర్, డిసెంబర్ 23: ఎన్టీపీసీ టౌన్‌షిప్‌లోని రామగుండం ఎన్టీపీసీ సెంట్రల్ స్కూల్ కు చెందిన విద్యార్థుల ఆటో బోల్తా పడ్డ ఘటనలో వర్షిత్, శివసాయి, సహస్రలకు గాయాలయ్యాయి. రోజు మాదిరిగానే ఆటో డ్రైవర్ జగన్ ఆటోలో విద్యార్థులను ఎన్టీపీసీలోని సెంట్రల్‌స్కూల్‌కు తీసుకెళ్తున్నాడు. ఇల్లం దు గెస్ట్ నుంచి ఎన్టీపీసీ బీ టైపు గేట్ సర్వీస్ రోడ్డు మీదుగా వెళ్తుండగా ఆటో ఫెయిల్‌తో ఆదుపు తప్పి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో విద్యార్థులు గాయపడ్డారు. వీరిని చికిత్స కోసం దవాఖానకు తరలించారు.

ఫిలిం సెన్సార్ బోర్డు సభ్యుడిగా శ్రీనివాస్

మంథని, డిసెంబర్ 23: తె